పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ

శివ, లావణ్యను అభినందిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

- అభినందించిన ఎస్పీ గైక్వాడ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 4 : తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు లావణ్యను ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అభినందించారు. కరీంనగర్ వేదికగా జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఇద్దరికి మెడల్స్ రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ శివ 1500 మీటర్ల పరుగులో, 5 కిలో మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించగా, మరో కానిస్టేబుల్ లావణ్య 5 కిలో మీటర్ల పరుగులో బ్రాంజ్ మెడల్ సాధించింది.

ఈ మేరకు మంగళవారం శివ, లావణ్యను ఎస్పీ కార్యాలయంలో శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఏఆర్ ఎస్సై గౌస్‌పాషాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 4 : నులి పురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తయారు చేసిన కార్యాచరణ ప్రకారం ఫిబ్రవరి 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అమలుపర్చాలని ఆదేశించారు. అన్ని మండల కేంద్రాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు సమన్వయ సమావేశాన్ని నిర్వహించి నులి పురుగుల సంక్రమణ, నష్టాలు, నివారణ, ఆల్బండ జోల్ మాత్రలు వేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు. ఏలిక పాములు, కొంకి పురుగుల జీవిత చక్రం సంక్రమణ, పిల్లల్లో కలిగే పోషకాహార లోపాలు, రక్తహీనత, కడుపునొప్పి, తదితర సమస్యల గురించి దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు తల్లిదండ్రులకు నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించాలన్నారు.

సురక్షిత ప్రయాణంలో డ్రైవర్ల పాత్ర కీలకం

విజేతలుగా నిలిచిన విద్యార్థులతో డీఎం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 4 : ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికులను తమతమ గమ్యస్థానాలకు చేరవేయడంలో చాలా కీలక మైన పాత్రను పోషిస్తారని, వారిని క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్లపైన ఉందని కల్వకుర్తి టీజీఆర్టీ సీడీఎం సుభాషిణి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని డిపోలో రోడ్డు భద్రతామాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ డ్రైవర్ల పాత్ర అనే అంశంపైన వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజలందరిదని సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణికులను ఒకప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి చేరవేసే డ్రైవర్లతో మర్యాదగా నడుచుకుంటూ వారి సేవలను వినియోగించుకోవాలన్నారు.

వివాహాది, ఇతర శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన బస్సులను రాయితీపై అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీఎ శ్వేత, సూపరింటెండెంట్ అహ్మద్, బీఎస్‌గౌడ్, సదానందం, ఆరిఫ్, తిరుపతితోపాటు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

చారకొండ, ఫిబ్రవరి 4 : జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండ-మల్లిపల్లి వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణంలో నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ అడ్వకేట్ వెంకట్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు ప్రభుత్వం ఏలాంటి ప్రత్యామ్నాయం చూపించకుండానే పోలీసుల బలగంతో దౌర్జన్యంగా ఇండ్లు కూల్చివేశారని ఆరోపించారు. బైపాస్ నిర్వాసితులకు రూ. 50లక్షలతోపాటు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎంపీడీవోగా బ్రహ్మచారి

వంగూరు, ఫిబ్రవరి 4 : వంగూరు ఎంపీడీవోగా బ్రహ్మచారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన విజయ భాస్కర్ కల్వకుర్తికి తిరిగి వెళ్లారు. తాడూర్ ఎంపీవోగా పనిచేస్తున్న బ్రహ్మచారిని వంగూరు ఎంపీడీవోగా అధికారులు నియమించడంతో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, తోటి సిబ్బంది సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

6న నిరసన ర్యాలీ

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 4 : ఈనెల 6వ తేదీన నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు తెలిపారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గద్దర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ అమరవీరుల స్థూపం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PM సూర్యఘర్
★ 78000/- రూపాయల సబ్సిడీ. 360 యూనిట్లు నెలకు ఫ్రీ. SBI లోన్ సౌకర్యం కలదు. మిగతా వివరాలకు సంప్రదించండి NEW PLANER POWER SOLUSIONS, Newtown, Mahabubnagar. Cell:8686166354, 7842520780.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

- నాణ్యమైన భోజనం అందించాలి
- కలెక్టర్ బదావత్ సంతోష్

బీకే లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

అమ్రాబాద్, జనవరి 4 : విద్యార్థుల హాజరుశాతం పెంచి మెరుగైన విద్యాబోధన చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని బీకే లక్ష్మాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని వంటశాలను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల విద్యా నైపుణ్యాన్ని మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని తెలిపారు.

క్షయను నిర్మూలిద్దాం..

జాతీయ క్షయ నిర్మూలనలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద వంద రోజుల క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుంచి మార్చి 17వరకు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు టీబీ గురించి ఆందోళన చెందవద్దని, వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్, అమ్రాబాద్ తాసీల్దార్ శైలేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి రమ్య, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే

లింగాల, ఫిబ్రవరి 4 : మండలంలోని వల్లభాపూర్ శివారులో సాగు చేసిన యాసంగి పంటల డిజిటల్ క్రాప్ నమోదు చేయడానికి మంగళవారం మండల వ్యవసాయ అధికారి అనిల్ క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో అనిల్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో యాసంగి పంటల డిజిటల్ క్రాప్ సర్వే తోపాటు సాధారణంగా జరిగే పంటల సర్వే నిర్వహించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు తెలిపారు.

గ్రామదేవతల మంగళ సూత్రాలు చోరీ

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 4 : గ్రామ దేవతలైన జమ్ములమ్మ, పోచమ్మ దేవతామూర్తుల మంగళ సూత్రాలు చోరీకి గురైన ఘటన మంగళవారం మండలంలోని గోప్లాపురంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామ సమీపంలోని ఊర చెరువ వద్ద వెలిసిన జమ్ములమ్మ, పోచమ్మ ఆలయంలో పూజారులు మంగళవారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు వెళ్లగా, తాళాలు పగలగొట్టితలు పుసుతెరుచుకొని కనిపించాయి. దీంతో రైతు కమిటీకి సమాచారం అందించగా, దేవతామూర్తుల మంగళ సుత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు రైతు కమిటీ గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తులం బంగారం తోపాటు వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయన్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

జర్నలిస్టుల దాడిపై ఫిర్యాదు

కొల్లాపూర్, ఫిబ్రవరి 4 : పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరంలో సోమవారం రాత్రి జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడడాన్ని నిరసిస్తూ మంగళవారం కొల్లాపూర్ సీఐ మహేశ్‌కి జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో భాగంగా వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టులపై భౌతికంగా దాడి చేయడం సరైన పద్ధతి కాదని సీనియర్ జర్నలిస్టు రాజేందర్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రాంరెడ్డి, వెంకటస్వామి, సురేశ్, వినోద్, కేశవ్, రాజశేఖర్, రమణ, వెంకటేశ్, సతీశ్, వీరాచారి, మద్దిలేటి, కేశవులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 4 : పట్టణంలోని పదో అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు దుస్తులను మంగళవారం పంపిణీ చేసినట్లు సూపర్‌వైజర్ అమృత తెలిపారు. కార్యక్రమంలో టీచర్ సంధ్య పాల్గొన్నారు.

గణితశాస్త్ర మెటీరియల్..

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 4 : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మిత్ర మండలి 1985 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఆధ్వర్యంలో డాక్టర్ గిరిధర్ స్మారకార్థం గణిత శాస్త్ర పరీక్షా మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. మండల విద్యాధికారి జీవన్‌కుమార్ మాట్లాడుతూ ఇష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు శ్రీనివాసులు, బాలాజీ, శ్రీనివాసులు, గోపాల్, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ వజ్రమ్మ పాల్గొన్నారు.

మెటీరియల్‌ను అందజేస్తున్న మిత్రమండలి బృందం

యానిమల్ బర్త్ కేర్ సెంటర్ పనుల పరిశీలన

కల్వకుర్తి, ఫిబ్రవరి 4 : కల్వకుర్తి మున్సిపాలిటీలోని కుర్మిద్దరోడ్డులో నిర్మిస్తున్న యానిమల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్ పరిశీలించారు. వీధి కుక్కల బెడద నివారించేందుకు వీలుగా నిర్మిస్తున్న సెంటర్ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఏఈ షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యానిమల్ బర్త్ కేర్ సెంటర్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 4 : రైతు, కార్మిక, కూలీల ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్టిన టువంటి బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా లేదని దేశ అభివృద్ధి కాకుండా తిరోగమనానికి అద్దం పట్టేలా ఉందన్నారు. వెంటనే బడ్జెట్‌ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్, సీఐటీయూ జిల్లా నాయకులు రామయ్య, అశోక్, సుభాష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

మాట్లాడుతున్న సైకాలజిస్ట్ శ్రీనివాస్

అమ్రాబాద్, ఫిబ్రవరి 4 : ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధించవచ్చని సైకాలజిస్ట్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అమ్రాబాద్, మన్ననూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పందన ఇదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలకిషన్, హెచ్ఎం సిద్దార్థ, పూర్వ విద్యార్థి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 4 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు గ్రామానికి చెందిన పీఏసీసీఎస్ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి రూ.25వేల విలువైన స్టడీ మెటీరియల్, 66 మందికి విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం నర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో వైద్య శిబిరం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలో మంగళవారం వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 150 మందికి హెచ్ఐవీ టెస్టులు చేశారు. కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకులు రామకృష్ణ, నాగరాజు, శివాని, చంద్రకళ, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బిజినేపల్లి, ఫిబ్రవరి 4 : మండల కేంద్రానికి చెందిన భాస్కర్ అనారోగ్యంతో మృతిచెందగా, కుటుంబాన్ని రైతు సమితి మండల మాజీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా విండో చైర్మన్ బాల్‌రాజుగౌడ్ పరామర్శించి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలస్వామి, రాజు, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణయ్య, ఆనంద్‌రెడ్డి, అనిల్ గౌడ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

సామగ్రి తరలింపునకు టెండర్ల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 4 : జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలకు అవసరమైన సామగ్రి సరఫరా చేయడానికి టెండర్లను ఆహ్వానించామన్నట్లు అదనపు కలెక్టర్, జిల్లా ప్రజాపరిషత్ కార్యనిర్వాహణాధికారి దేవసహాయం మంగళవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ సంతోష ఆమోదంతో ఎన్నికల నిర్వహణకు కావాల్సిన 52 రకాల సామగ్రిని సరఫరా చేయడానికి ఆసక్తిగల బుక్‌స్టోర్స్, స్టేషనరీ ఏజెన్సీలు టెండర్ దరఖాస్తులు ఈనెల 6వ తేదీ సాయంత్రం 5గంటల వరకు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో మూడు సెట్లు అందజేయాలన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తాడూరు, ఫిబ్రవరి 4 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాలను గ్రామాల్లో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఇంద్రకల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పశువులు, గేదెలకు గర్భకోశ వ్యాధికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది రమేశ్, జానయ్య, మల్లేశ్, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ఇప్పలపల్లిలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని ఇప్పలపల్లిలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18పశువులకు గర్భకోశవ్యాధి చికిత్సలు, 36 పశువులకు సాధారణ చికిత్సలు 43దూడలకు నట్టల నివారణ మందులను అందించినట్లు పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది విజయలలిత, తిరుపతయ్య, యాదగిరి, గోపాల మిత్రలు హరీశ్, జగ్జీవన్, స్వామి పాల్గొన్నారు.

వర్గీకరణలో కోర్టు తీర్పును గౌరవించాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 4 : ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని దళిత జర్నలిస్టు ఫోరం నాయకుడు సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి నుంచి వినయ్ అనే యువకుడు పాదయాత్రగా బయలుదేరగా, మంగళవారం బిజినేపల్లికి చేరుకున్న పాదయాత్రకు స్థానిక దళిత నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మహేశ్, బంగారయ్య, నర్సింహ, లక్ష్మణ్, విజయ్‌కాంత్, రాంచందర్ తదితరులు ఉన్నారు.

బీసీల ఆధ్వర్యంలో..

గాజరలో పోస్టర్ విడుదల చేస్తున్న బీసీ నాయకులు

వంగూరు, ఫిబ్రవరి 4 : హైదరాబాద్‌లో ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే 'లక్ష డప్పులు-వెయ్యి గొంతుకలు' సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మండలంలోని గాజరలో బీసీ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు సైదులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు బీసీలు సైతం మద్దతు ప్రకటిస్తూ పోస్టర్లను ఆవిష్కరించడం గొప్ప పరిణామం అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ముఖేశ్, శ్రీకాంతాచారి, మల్లేశ్, మల్లే శ్‌గౌడ్, నిరంజన్, శివ, వెంకటేశ్, పరశురాములు, విశ్వనాథం, రాజు పాల్గొన్నారు.

భజన పోటీల్లో తృతీయ బహుమతి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 4 : బిజినేపల్లి మండలం పాలెం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి భజన పోటీల్లో పెద్దకొత్తపల్లికి చెందిన భజన బృందానికి తృతీయ బహుమతి వచ్చింది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, ఫిబ్రవరి 4 : కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండాకు చెందిన కిషన్‌నాయక్ కుటుంబాన్ని మంగళవారం ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ బృందం పరామర్శించింది. నిరుపేద కుటుంబానికి చెందిన కిషన్‌నాయక్ క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబానికి చేయూతనందించాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. దీంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనూనాయక్, హనుమంత్‌నాయక్, గౌర్యానాయక్, పెద్ద భీము, సక్రూ, ప్రశాంత, గోపి, పరమేశ్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కల్వకుర్తి రూరల్ : పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 4 : ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎంపీ కప్-2025లో భాగంగా ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే, డూ మార్షల్‌ఆర్ట్స్ అండ్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కల్వకుర్తి మండలం లింగసానిపల్లి యూపీఎస్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో హరిప్రియ ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించగా దివ్యశ్రీ, సంగీత, మనీష, శ్రావ్య, అశ్విని తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించారు. వీరిని పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం నెహ్రూప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు కారాటేలో శిక్షణ ఇచ్చిన మాస్టర్ నాగరాజునూ అభినందించారు.

అంబటిపల్లి విద్యార్థులు..

లింగాల, ఫిబ్రవరి 4 : మండలంలోని అంబటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించినట్లు మంగళవారం హెచ్ఎం జ్యోతిరాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహేశ్వరి, 6వతరగతి చదువుతున్న భార్గవి ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటినట్లు తెలిపారు. అభినందించిన వారిలో పీఈటీ నరేందర్, గ్రాండ్ మాస్టర్ సందీప్, ముఖేశ్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 4 : ఈనెల 22, 23 తేదీల్లో ఉస్మానియా యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్ పోటీలకు నల్లమల విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఎస్ ఎస్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్‌మంగళవారం ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో అండర్ 14-ఏ విభాగంలో శివరామకృష్ణ ప్రథమ స్థానంలో నిలువగా, బీ విభాగంలో హరికృష్ణ, సీ విభాగంలో కృష్ణనాయక్ మొదటిస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను చైర్మన్ సీఎం రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటయ్య అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేంద్ర, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బిజినేపల్లి, ఫిబ్రవరి 4 : వనపర్తిలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల్లో లట్టుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ పరశురాములు తెలిపారు. కాగా, వీరిని పాఠశాల అధ్యాపకులు, గ్రామస్తులు మంగళవారం అభినందించారు. మెడల్ సాధించిన వారిలో రిషిక, స్ఫూర్తి, లక్ష్మి ఉన్నారు.

కరాటేలో పతకాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం జ్యోతిరాణి

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్